ఉధృతంగా గోదావరి... నీట మునిగిన రహదారులు



2 లో

శ్రీ దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 27 | జూలై | 2024 | పేజీలు : 10



## ఆగస్టు రెండులోగా జలాశయాల్లోకి
# నీరు నింపాలి



2 లో

- గడువులోగా ప్రభుత్వం స్పందించకపోతే 50 వేల మంది రైతులతో వస్తాం
- పంప్ హౌస్‌ను మేమే ఆన్ చేస్తాం
- ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్
- కరువు ప్రాంతాలకు కాళేశ్వరం వరం
- నీటిని లిఫ్ట్ చేస్తేనే మానేరు, కొండపోచమ్మ, రంగనాయక సాగరు నీళ్లు
- టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ మేడిగడ్డ సందర్శన కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు

## పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్



సూర్య బ్యూరో వరంగల్, జులై 26: పల్లెల్లో ఎన్నికల నగారా మోగనుంది. ఆగస్టులోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల నిర్వహించాలని నిర్ణయం మిగతా 2లో..

## కన్నెపల్లిలో సారలమ్మ పూజారి మృతి

2 లో



## మరమ్మత్తు పనులను వేగవంతంగా కొనసాగిస్తున్న విద్యుత్ శాఖ

- నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరుకి అనుమతి ఇచ్చిన అధికారులు
- ఎర్తింగ్ స్తంభాలు, సమస్యాత్మక ట్రాన్స్ఫార్మర్లను తనిఖీ చేసిన అధికారులు
- సూర్య వార్తకు స్పందన

4 లో



## పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి..

తీసుకున్నారు. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తుంది. ప్రస్తుతం పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. ఆరు నెలలు దాటితే కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావాల్సిన గ్రౌండ్స్ ఆగిపోనున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీని ప్రాధాన్యత అంశంగా తీసుకొని సచివాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. అయితే కుల గణ నిర్వహించాల్సిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. కుల గణన చేయడానికి కనీసం ఐదు నెలల సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. దీంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు వెనక్కి పోతాయని భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ లోపే ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లే కొనసాగించాలని, ఆగస్టు నెలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. సమావేశంలో మంత్రులు అధికారులు పాల్గొన్నారు.

## కన్నేపల్లిలో సారలమ్మ పూజారి మృతి

తాడ్వాయి జులై 26మేజర్ న్యూస్ సూర్య మండ లంలోని కన్నేపల్లి లో సారలమ్మ పూజారి కాక సంప త్ (38)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెం దారు. గత కొద్ది రోజులుగా ఆనరోగ్యంతో బాధ పడుతూ సంపత్ తీవ్రస్తవస్థకు గురై వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయనకు ఇద్దరు కుమారులు,కూతురు భార్య,తల్లి ఉన్నారు. ఆయన మృతితో కన్నేపల్లిలో విషాదఛా యలు అలుముకున్నాయి. పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## ఉదృతంగా గోదావరి... నీట మునిగిన రహదారులు

వాజేడు జూలై 26 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని గోదావరి ఉప్పొంగి ప్రవహించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు .పేరూరు గోదావరి వద్ద నీటిమట్టం 12 గంటలకు 17.290మీటర్లు ఉండగా ఒంటి గంటకు 17.320 ఉండగా 4 గంటల సమయం లో 17. 440 మీటర్లు ఉదృతంగా పెరుగుతూ మండలంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. 163 వ జాతీయ రహదారి వారం రోజులైనప్పటికీ జాతీయ రహదారి బయటికి రాకపోవడంతో రెండు రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు .

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి





నెల్లికుదురు జూలై 26 మేజర్ న్యూస్(సూర్య) : పరిసరాలు పరిశుభ్రంగాఉంచడానికి ప్రతి ఒక్కరుబాధ్యతగా వ్యవహరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్లఅనిల్ కుమార్ ఆధ్వర్యంలోస్వచ్ఛభారత్ నిర్వహించి,పిచ్చి మొక్కలు ముళ్ళ మొక్కలను తొలగించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాల శుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతనుపాటించాలని అన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్లఎటువంటి వ్యాధులు రావని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు బంటు కవిరాజు,రఘురాం,భూక్యరాగేశ్వరరావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, ఎనమల సుధాకర్, మహేందర్,కందికొండ బాబు,దేశెట్టి యాకన్న, సుభాష్,కూన సతీష్,అధ్యాపకేతరబృందం లక్ష్మణ్, ప్రదీప్, రమ,వెన్నెల, బిక్షు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు రెండులోగా జలాశయాల్లోకి నీరు నింపాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ మహదేవపూర్ జూలై 26 మేజర్ న్యూస్: ప్రభుత్వం ఆగస్టు 2 లోగా జలాశయాల్లో నీరు నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం ముఖ్య నాయకులతో మొదట కాళేశ్వరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించారు. గోదావరిలో పసుపు కుంకుమలు పూలు చల్లి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక వేళ ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్ హౌస్ లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని, అలాగే హైదరాబాద్ కు కూడా మంచినీళ్లు అందించొచ్చని కేటీఆర్ అన్నారు. 15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ నిర్మించామని, 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ నిర్మించామని, లక్ష్మీ పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వనిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తు న్నారని విమర్శించారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కాళేశ్వరం దగ్గర





గోదావారి ఉధృతంగా ప్రవహిస్తోందన్నారు.ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరికి సాధ్యం కాదని, 17 పంపులు రెడీగా ఉన్నాయని. రోజుకు రెండు టీఎంసీలు ఎత్తిపోయొచ్చని కేటీఆర్ అన్నారు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదని దుమ్మెత్తి పోశారు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లి వ్వొచ్చని చెప్పారు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనా యకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూ స్తున్నారని, తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయని, కొండపోచమ్మ, మల్ల న్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చని కేటీఆర్ అన్నారు. మిడ్మనేరు గత ఐదారేండ్లు నిండుగా ఉందని, ఇప్పుడు ఎడారిగా మారింద ని అన్నారు.. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నామ ని, సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు స్థానిక నాయకులు ఉన్నారు.

# తెలంగాణ బడ్జెట్లో వరంగల్‌కు సున్నా బడ్జెట్

### నిధులు కేటాయించకుండా జిల్లాను నిర్వీర్యం చేసే కుట్ర

### బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

పరకాల, జూలై 26, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో వరంగల్ జిల్లాకు బడ్జెట్ కేటాయించకుండా వరంగల్లు అభివృద్ధికి దూరంగా పెట్టేందుకు చేస్తున్న కుట్రకు నిరసనగా శుక్రవారం బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతూ తెలంగాణలో రెండవ అతిపెద్ద జిల్లా అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు కేటాయించకుండా జిల్లాను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు నిరసన తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయకుమార్, దగ్గు విజేందర్ రావు, పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు శారద,



రమారేడుగొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, పాలకుర్తి, తిరుపతి, ముత్యాల దేవేందర్ దామ సతీష్, బీరం రాజిరెడ్డి , పిట్ట కిషోర్, పెండెల రామకృష్ణ, తడక విక్రం, పల్లెబోయిన భద్రయ్య, మంతెన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిసిన అధికారులు

### శాలువాతో ఘనంగా సన్మానించిన

### పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు

చెన్నారావుపేట జులై 26 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నల్ల శ్రీవారిని అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆమెకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ గడ్డం దయాకర్, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, ఏపీఓ అరుణ, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, ఆఫీస్ సబార్డినేట్ లు నీల, కుమారస్వామి తదితరులు ఉన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మండల అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వికాస్, నిట్టు, రాజు, ప్రమీల, శ్వేత, మమత, వీరన్న, శ్రీనాథ్, శ్రావణ్, సాంబరాజు, నరసింహ రాములు, శ్యామ్, శ్యాం ప్రసాద్, రంజిత్, ఫీల్ అసిస్టెంట్లు



తిరుపతి, రమేష్, శ్రీదేవి, మోహన్, శ్రీలత, కవిత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇదే ! గీసుగొండ మండల సమాఖ్య కార్యాలయానికి వెళ్లే దారి

### ఇబ్బందులు పడుతున్న మహిళా ఉద్యోగులు



గీసుగొండ జూలై 26 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొనాయమాకుల గ్రామం ఎస్సారెస్పీ కెనాల్ ఆవరణలో ఉన్న మండల సమాఖ్య కార్యాలయంకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని మహిళా సంఘం ప్రతినిధులు ,ఉద్యోగస్తులు తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల సమాఖ్య కార్యాలయం వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారింది. కార్యాలయం ఆవరణలో తరచూ భారీ వాహనాలు తిరగడంతో రోడ్డు మరింత బురదమయంగా, అస్తవ్యస్తంగా తయారై అటు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రతినిధులు చొరవ చూపి కార్యాలయానికి హద్దులు ఏర్పాటు చేసి,సిసి రోడ్డు మంజూరు చేయాలని వారు కోరారు.

## నూతన ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ మండల నాయకులు



నెల్లికుదురు జూలై 26 మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల మండల కేంద్రంలో నూతనంగాఎస్సై బాధ్యతలు చేపట్టిన ఎస్సై సిహెచ్ రమేష్ బాబుని శుక్రవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.వారి వెంటప్రధాన కార్యదర్శి వెన్నా కుల శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్,మండలఉపాధ్యక్షులు పులిరామ చంద్రు,పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి,కార్యదర్శి అశ్విన్, బిఆర్ఎస్ మండల్ నాయకులుకాసం వెంకటేశ్వర్ రెడ్డి,కసరబోయిన విజయ్ యాదవ్,ఎండి రహమాన్,మంద అశోక్,రాగి పెల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర మల్టీస్పెషల్ ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స



వర్ధన్నపేట జూలై 26(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీస్పెషల్ ఆస్పత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స చేసిన వైద్యులు ఇల్లంద గ్రామానికి చెందిన పాకనాటి అనసూయ కు తొడ భాగంలో కంతి ఏర్పడి నడవడానికి తీవ్ర అవస్థకు గురైంది. దింతో డాక్టర్ రాజనరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం శాస్త్ర చికిత్స చేసి మూడు కిలోల కంతిని తొలగించారు.

# అధికారులు అంకితభావంతో పని చేయాలి

### సీజనల్ వ్యాధులు, అంతర్గత రోడ్ల నిర్మాణము, స్త్రీ శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



కొత్త గూడ జూలై 26 (మేజర్ న్యూస్ ( సూర్య): అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోనిరైతువేదికలో,కొత్తగూడ ,గంగారం మండలాలకు సంబంధించి, అధికారులు సీజనల్ వ్యాధులు అంతర్గత అభివృద్ధి పనులు, స్త్రీ శిశు సంక్షేమంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో టీబీ, న్యూట్రిషన్ ఎన్ సి డి, ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించాలని, సబ్ సెంటర్స్ ,అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా, స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, జిల్లాస్థాయిలో యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని, ప్రతి (15) రోజులకు ఒకసారి అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు పెండింగ్ పనులు ఉంటే వెంట వెంటనే పూర్తి చేయాలని ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అన్నారు, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వసతి గృహాలు సీజనల్ వ్యాధుల అరికట్టడం, సానిటైజేషన్, వాటర్ ట్యాంక్స్ శుభ్రత, క్లోరినేషన్, గ్రామాలలో క్లీనింగ్ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు, మండలాల పరిధిలో శ్యామ్, మామ్, కేసులను నార్మల్ స్థాయికి తీసుకురావడానికి వారి తల్లిదండ్రులను ఒప్పించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు,అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, (260) మంది బాలికలు చదువుకుంటున్న ఈ ఉన్నత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, స్వయంగా హాస్టల్లోని కిచెన్, టాయిలెట్స్, వంటగది, మెడికల్ రూమ్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లను తనిఖీ చేసి హాస్టల్లో పరిశుభ్రత పాటించాలని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని టీచర్లను ఆదేశించారు, ప్రాథమిక ఆరోగ్య ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీ, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ ,ఎం సి డి కౌంటర్, ఐపీ రూమ్, డెలివరీ రూమ్ ఆపరేషన్ థియేటర్,లను తనిఖీ చేశారు, నార్మల్ డెలివరీ అయిన కొత్తగూడ మండలం పోలారం గ్రామానికి చెందిన మహేశ్వరి, తో మాట్లాడుతూ, అందుతున్న వైద్య సేవలు వివరాలుఅడిగితెలుసుకున్నారు,సబ్ సెంటర్ పరిధిలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని,సూచించారు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సక్రమంగా విధులు నిర్వహిస్తే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని అందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో శ్రద్ధగా పనిచేయాలని , నిర్లక్ష్యం వహిస్తేచర్యలుతీసుకుంటామన్నారు, కొత్తగూడ, గంగారం మండలాలకు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ఒకటే ఉందని మరొకటి మంజూరు చేయవలసిందిగా స్థానికులు కలెక్టర్ ను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) లెనిన్ వత్సాల్ టోప్పో, జిల్లా పరిషత్ సీఈవో నర్మదా, వైద్యాధికారిణి డాక్టర్ కళావతి భాయి, డిపిఓ హరిప్రసాద్, డిడబ్ల్యూఓ వరలక్ష్మి, కొత్తగూడ మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కుక్కల దాడినుండి ప్రజల ప్రాణాలను కాపాడండి

### పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ డిమాండ్



మహబూబాబాద్ రూరల్, జూలై 26, మేజర్ న్యూస్(సూర్య): సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో కుక్కలు కోతులు దోమలను నివారించాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిపిరి యకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కలు కోతుల వల్ల ప్రజలకు ప్రాణహాని తీవ్రంగా ఉందని అన్నారు.ఇప్పటికే అనేక ప్రాంతాలలో కుక్కల బారిన పడి పిల్లలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కోతుల ఇండ్లలో వచ్చి వస్తువులను పడుచేస్తూ ప్రజలపైన దాడి చేస్తున్నాయని దాడిలో అనేక మంది గాయపడ్డారని అన్నారు.అలాగే పట్టణంలో దోమల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు కుక్కలు కోతులు దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిచో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి. రావుల రాజు.హేమ నాయక్.పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నగన్న.బానోతు వెంకన్న.తోట శ్రీనివాస్. ఎర్ర శ్రీనివాస్ బూర్గుల లక్ష్మణ్. గడిపల్లి శ్యామ్.పార్టీనాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో

## శిదిలా వ్యవస్థకు చేరిన పాఠశాల భవనం

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి




ఏటూరు నాగారం జూలై . 26. మేజర్ న్యూస్ సూర్య: ట్రైబల్ వెల్ఫర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐ టి డి పి ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ ఏటూరు నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల శిథిల వ్యవస్థకు చేరడం వలన ఏ సమయంలో కూలుతుందో అని అదేవిధంగా వర్షం పడటం వలన బిల్డింగ్ నుంచి వర్షం నీలో తరగతి గదిలో చెమ్మ రూపంలో దిగుతుంది అన్నారు అదేవిధంగా తడిసిన గోడలు కరెంట్ షాట్ వచ్చే ప్రమాదం కూడా ఉంది అన్నారు వెంటనే విద్యార్థులకు నూతనా బిల్డింగ్ సౌకర్యం కల్పించాలని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏటూరు నగరం మండల అధ్యక్ష కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ మంథని అసెంబ్లీ అధ్యక్ష బరిలో కుంభం మహేష్ రెడ్డి



కాటారం, జూలై 26, మేజర్ సూర్య న్యూస్: నియోజకవర్గంలో జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ అధ్యక్ష పదవికి మల్హర్ మండలం కుంభంపల్లి గ్రామానికి చెందిన కుంభం మహేష్ రెడ్డి బరిలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేష్ రెడ్డి తెలిపారు. మంథని నియోజకవర్గ యువకుల అభిప్రాయం మేరకు ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో అందరూ తనకు మద్దతుగా యువకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్లైన్ ద్వారా తమకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని మహేష్ రెడ్డి కోరారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

**గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం**

**ఒక కోటి 59 లక్షల విలువైన ఎండు గంజాయి దహనం**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 26 మేజర్ న్యూస్:యువత చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదంతో అణచివేయడం జరుగుతుం దని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు. శుక్రవారం ఒక కోటి 59 లక్షల విలువైన



ఎండు గంజాయి దహనం చేయడం జరిగిందని జిల్లాలో అక్రమ గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపి, గంజాయి నిర్మూలనకు నిరంతర నిఘా పెడుతూ, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 2020 నుంచి 25 కేసుల్లో ఒక కోటి 59 లక్షల విలువ గల 636 కిలోల ఎండు గంజాయిని స్వాధినం



చేసుకుని, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆద్వర్యంలో కోర్టు ఉత్తర్వుల ప్రకారం. హన్మకొండ సుబేదారీలోని కాకతీయ మెడిక్లిన్ వద్ద సైంటిఫిక్ పద్ధతిలో దహనం చేసినట్లు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు



తప్పవని, జిల్లాలో గంజాయి, డ్రగ్స్ పై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. మత్తు పదార్థాల వినియోగంతో నూరేళ్ల జీవితం నాశనం అవుతుందని ఎస్పి పేర్కొన్నారు. యువత విద్యార్థులు చెడు స్నేహాలతో సరదాగా ప్రారంభించిన మాదకద్రవ్యాల వినియోగం, వారి భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. జిల్లాలో అక్రమంగా మాదకద్రవ్యాలు రవాణా చేసినా, వినియోగించిన, విక్రయించినా, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, జిల్లా పరిధిలోని రిజర్వు ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు, పాల్గొన్నారు.

---

## నరకానికి రహదారి ఈ జాతీయ రహదారి

**ఎక్కడికక్కడ గుంతలు తేలి నరకం చూపిస్తున్న రోడ్లు**

**వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి దుస్థితి**

**అధికారులు స్పందించాలని వాహనదారులు స్థానికులు డిమాండ్**



వర్ధన్నపేట జూలై 26 (మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామంలో ప్రధాన రహదారి మృత్యు రహదారిగా మారుతోంది. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి ఐన ఈ రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు తేలి ప్రయాణికులకు నిత్యం నరకం చూపిస్తోంది. ఇప్పటికే ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఐనప్పటికీ నిమ్మకు నిరైతినట్లు అధికారులు పట్టించుకో కపోవడంపై ప్రజలు వాహనదారులు తీవ్ర ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.

## చెన్నారావుపేట ఎంపీడీవోగా నల్ల శ్రీవాణి



చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎంపీడీవో గా నల్ల శ్రీవాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో గడ్డం దయాకర్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఈమె గతంలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై చెన్నారావుపేట మండలానికి వచ్చినట్లు తెలిపారు.

## మరమ్మత్తు పనులను వేగవంతంగా

# కొనసాగిస్తున్న విద్యుత్ శాఖ

గోవిందరావుపేట, జూలై 26 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యపై అధికారులు స్పందించారు. లోపం ఎక్కడ... తిరగని ఫ్యాన్లు, వెలగని లైట్లు.. అస్తవ్యస్తంగా విద్యుత్ సరఫరా శీర్షికన సూర్య పేపర్లో వచ్చిన కథనానికి ఇన్చార్జి ఏడిఈ సాంబ రెడ్డి, ఏఈ దేవ్ సింగ్ లు స్పందించారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక లైన్మెన్ కుమార్, పలువురు సిబ్బందితోపాటు విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సైతం చల్వాయి గ్రామంలో ఉండి విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సమస్యలను గుర్తించారు. పలు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర ఎర్తింగ్ సమస్య తలెత్తడంతో నూతన ఎర్తింగ్ ఏర్పాటు చేయడంతో పాటు గతంలో 15 కే.వి స్థానంలో నూతనంగా 25 కే.వి లైట్ పోల్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన అనుమతించారు. 500 మీటర్ల మేర నాలుగు పోల్స్ నూతనంగా ఏర్పాటు చేసి కొత్త లైన్లు అధికారులు ఏర్పాటు చేశారు. స్టోర్లో ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో లేకపోవడంతో అందుబాటులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కోసం ఆరా తీయడంతో పాటు మరో రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా తొలగిస్తామని విద్యుత్ అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న మైంటైన్ సమస్యను సైతం గ్రామపంచాయతీ సహకారంతో పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. దీంతో విద్యుత్ సరఫరాలో గతంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా



పత్రికలో వచ్చిన వార్తకు స్పందించి ముమ్మరంగా మరమ్మత్తు పనులు చేపడుతున్న అధికారులకు గ్రామస్తులు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.





# సఖి కేంద్రాలు అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

### సఖి కేంద్రాన్ని సంప్రదించుటకు

### అందుబాటులో 0870 2452112 నెంబర్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్యా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 26, మేజర్ న్యూస్ : సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యా అన్నారు. శుక్రవారం ఎక్సైజ్ కాలనీలో ఉన్న హనుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవల కు ప్రచారం కల్పించి మహిళలలో అవగాహన కల్పించాలని సూచించారు. సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం ,తాత్కాలిక వసతి, న్యాయ సహాయం,పోలీస్ సహాయం అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్ లను కూడా ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో





మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు,హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు. సఖి కేంద్రాన్ని సంప్రదించడానికి మహిళా హెల్ప్ లైన్, ఆడపిల్లల హెల్ప్ లైన్లు ఉన్నాయని పేర్కొన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదించుటకు 08702452112 నెంబర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని బాధితులకు వీడియో కౌన్సిలింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరిస్తూ గోడపత్రికలు అంటించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు స్థానిక ఛానల్స్ లో వీడియోల ద్వారా సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై ప్రచారం చేసి మహిళలకు, బాలికలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. అనంతరం సఖి కేంద్రం కొరకు నిర్మిస్తున్న నూతన భవనాన్ని సందర్శించి మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ మధురిమ, సఖి సెంటర్ ఆర్గనైజర్ హైమావతి ,రహదారులు భవనాలు శాఖ ఈఈ సురేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే

# డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్

### ఎంపీడీఓ,ఎమ్మార్వో కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి

### సీఎం అంగీకారంతో అక్టోబర్ నెలలో శంఖుస్థాపనకు ఏర్పాట్లు

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, జులై26,మేజర్ న్యూస్(సూర్య): ప్రజలకు మెరుగైన సేవలు అందించాలానే ఉంద్దేశ్యంతోనే సమీకృత రెవెన్యూ డివిజనల్ కార్యాలయాల సముదాయభవన నిర్మాణం చేయబోతున్నట్లు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని రైతువేదిక ప్రక్కన గల ఓపెన్ ల్యాండును అలాగే ఎంపీడీఓ కార్యాలయంలోని ఓపెన్ ల్యాండును ఎమ్మెల్యే కడియం శ్రీహరి జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్, స్టేషన్ ఘనపూర్ ఆర్ డిఓ, తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్అండ్ బి ఇంజనీర్లతో కలసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు మన రాష్ట్రంలోని జిల్లాల పునర్విభజన చేసి10 జిల్లాలను 33 జిల్లాలుగా చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం చాలా ఏళ్ల క్రితం నిర్మింపబడినవని అన్నారు. ఇప్పుడు అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నా





యని సరైన కార్యాలయాల నిర్మాణం లేకపోవడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందడం లేదన్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పరిపాలన సౌలభ్యం కొరకు సమీకృత డివిజన్ లెవెల్ కార్యాలయాల సముదాయాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి కోరినట్లు పేర్కొన్నారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. 50 వేల ఎస్ఎఫ్టీలో దాదాపు 20 కార్యాలయాలు ఒకే దగ్గర ఉండే విధంగా జి ప్లస్ వన్ తరహాలో రెవెన్యూ డివిజన్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి అంగీకారంతో అక్టోబర్ నెలలో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయబోతున్నామన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,ఆర్డీవో డిఎస్.వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఎంపీడీఓ మధుసూదన్,ఆర్ఐ అర్జున్,రవీందర్,మాజీ ఎంపీటీసీలు,గన్ను నర్సింహులు,గుర్రం రాజు,రజాక్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,బూర్ల శంకర్,తెల్లాకుల రామకృష్ణ, గాదేపాక సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన ప్రముఖ నటి రేణు దేశాయ్



వరంగల్ టౌన్, జూలై 26, మేజర్ న్యూస్: ప్రముఖ నటి, భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ చీఫ్ అడ్వైజర్ రేణు దేశాయ్ శుక్రవారం జూబ్లీహిల్స్ లో ని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పర్యావరణం, వన్యప్రాణుల సంక్షేమం, ఆధ్యాత్మిక రంగాల పై చర్చించారు. భగవద్గీత ఫౌండేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే ప్రప్రథమంగా నెలకొల్పనున్న గీత యూనివర్సిటీకి సంబంధించిన వివరాలను రేణు దేశాయ్ మంత్రి సురేఖ గారికి వివరించారు. ఈ సందర్భంగా తమ ఇంటికి అతిథిగా వచ్చిన రేణుదేశాయ్ ని మంత్రి సురేఖ నూతన వస్త్రాలు, పండ్లు, పసుపు కుంకుమలతో సత్కరించారు. మంత్రి సురేఖ కూతురు కొండా సుస్మిత పటేల్ ప్రత్యేకంగా తెప్పించిన గొలుసుని మంత్రి సురేఖ రేణు దేశాయ్ కి తన స్వహస్తాలతో అలంకరించారు. కొండా కుటుంబం తనను ఆదరించిన తీరు పట్ల రేణు దేశాయ్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసినరాష్ట్ర బడ్జెట్

### కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

### కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుట్టయ్య



నెల్లికుదురు జూలై 26 మేజర్ న్యూస్(సూర్య): మునుపెన్నడూ లేని విధంగా వాస్తవానికి దగ్గరగా వ్యవసాయ రంగానికిపెద్దపీట వేసి రాష్ట్ర బడ్జెట్లో 25% నిధులు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిలుస్తుందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ అన్నారు. శుక్రవారంమండలకేంద్రంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లలోఎన్నడూ లేని విధంగా వాస్తవానికి దగ్గరగాబడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు.గత ప్రభుత్వం రుణమాఫీకి ప్రతి బడ్జెట్లో పేరుకే నిధులు కేటాయిస్తూ వాటిని విడుదల చేయలేదనివిమర్శించారు.కానీ మా ప్రభుత్వం కేటాయించిన ప్రతి పైసా వెంటనే రైతులకు అందజేస్తుందని అన్నారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా వరి పంట బోనస్ కి ఈబడ్జెట్ లోనిధులు కేటాయించామని అన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,రాష్ట్ర ప్రభుత్వానికి రైతులందరితరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ అభయ హస్తానికి మొండి చేయి

### దళితుల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్షత విడనాడాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు



చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): అంబేద్కర్ అభయ హస్తానికి మొండి చేయి చూపి దళితుల పై ప్రభుత్వం నిర్లక్ష్యం వివక్షతను కనబరిచిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 2024-25 వార్షిక బడ్జెట్ 2,91,159 కోట్ల తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో దళితుల ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. అంతేకాక దళితులను పొగిడినట్టే పొగిడి నోటితో మాట్లాడి నొసలితో వెక్కిరించినట్టుందని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను చెత్తబుట్ట లో పడేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పేరా 17,700 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తంగా పేరు మార్చి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తామన్న ప్రభుత్వం బడ్జెట్ లో దీని ప్రస్తావన ఊసే లేకపోవడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ ప్రత్యేక నిధి కింద 36,750 కోట్లు కేటాయించగా ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో నిధులు తగ్గించి 33, 124 కోట్లు కేటాయించడం దళితుల పట్ల సవతి తల్లి ప్రేమకు నిదర్శనం అన్నారు.ఇప్పటికయినా దళితులపై నిర్లక్ష్య, వివక్షతను వీడి దళితుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంపీ ఓ పద్మను సన్మానించిన మాజీ సర్పంచ్

### బొల్లెపల్లి శ్రీనివాస్



నెల్లికుదురు జూలై26 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన మండల పంచాయతీ ఆఫీసర్ పద్మనుశుక్రవారం వావిలాల గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీనివాస్ శాలువా కప్పి సన్మానించారు.వారు చేసే పనిలోఎటువంటి సహాయ సహకారాలు అవసరంఉన్న తప్పకుండా మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శివెంకన్న ,అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి,గ్రామస్తులుమంగ్య,నల్ల శ్రీనివాస్ రెడ్డి, వీరమల్లు,కారోబార్ యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి

### ఎస్సీ కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం

### సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం

వర్ధన్నపేట,26జూలై(మేజర్ న్యూస్ సూర్య): దేశంలో దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య అన్నారు. టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్, ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ





గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి ధ్యేయంగా 33 వేల 124 కోట్ల నిధులను కేటాయించడం హర్షనీయం అన్నారు. గత తొమ్మిదన్నర ఏళ్ళు బిఆర్ఎస్ పాలనలో అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపణలు చేశారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఎస్సీలకు కార్పొరేషన్ నిధులు, ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించుటకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం వర్ధన్నపేట, ఐనవోలు మండలాల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య,యాకర సాంబయ్య, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, ,మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,పట్టణ అధ్యక్షులు చెరిపెల్లి బాబు, సీనియర్ నాయకులు కొండేటి బాలకృష్ణ,ఎర్ర శ్రీకాంత్,చీటూరి రాజు,యాకర యాదగిరి,హన్మకొండ సుధాకర్,నందిపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు నిర్వహించాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): బదిలీలు నిర్వహించాలని మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ప్లే కార్డులు చేత పట్టుకుని నిరసన చేపట్టారు. గత 11 సంవత్సరాలుగా మోడల్ స్కూల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను బదిలీలు చేపట్టడం లేదన్నారు. గత సంవత్సరం బదిలీలకు నోటిఫికేషన్ వచ్చి వెబ్ ఆప్షన్స్ పూర్తయినవి కాని బదిలీలు జరగలేదన్నారు. ఈ సంవత్సరం జూన్, జూలైలో బదిలీలు జరిపిస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట ఇచ్చి అన్ని గురుకులాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, అన్ని ప్రభుత్వ శాఖలకు బదిలీలు జరిగాయి కాని ఇప్పటివరకు ఆదర్శ ఉపాధ్యాయులకు బదిలీల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆదర్శ ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వహించాలని, ప్రమోషన్లు కల్పించాలని జీరో వన్ జీరో కింద శాలరీస్, హెల్త్ కార్డ్స్, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజేందర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## డైల్ 100 పై జిల్లా ఎస్పీలతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై26,మేజర్ న్యూస్ (సూర్య): డైల్ 100 గురుంచి ఆన్లైన్ ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర డిజిపి డా.జితేందర్ అన్ని జిల్లాల ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డయల్ 100 సర్వీసెస్,బ్లూ కోల్ట్స్, పెట్రోకార్స్ గురించి,మరియు ప్రజలు వినియోగం, తద్వారా ప్రజలకు అందుబాటులో ఉండటం, త్వరితగతిలో ప్రజలకు న్యాయం చేయగలగటం గురించి సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, పీసీఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలి

**పాఠశాలలో మిగిలిపోయిన పనులకు**

**అంచనాలు తయారు చేసి పంపించండి**

**అంగన్వాడి భవనాలకు చిన్న చిన్న రిపేరు కొరకు**

**1 లక్ష 50 వేలు మంజూరు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**




హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 26, మేజర్ న్యూస్: జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా మొదటి దశలో పాఠశాలలకు మంజూరైన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు మొదటి దశలో ఏవైనా పనులు పెండింగ్లో ఉన్నది లేనిది తెలుసుకొని వాటిని పూర్తి చేయడానికి చర్యలు



తీసుకోవాలని అన్నారు. మండలాల వారీగా ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈఓలతో మంజూరైన పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అడిగి తెలుసు కున్నారు. పూర్తయిన పనుల వివరాలు మెజర్మెంట్ బుక్కులో నమోదైనది లేనిది అధికారులను అడిగి తెలుసు కున్నారు. నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయించాలని అన్నారు. ఎం ఓ ఎం బి పాఠశాలలో మిగిలిపోయిన పనులకు అంచనాలు తయారు చేసి పంపించవలసిందిగా కోరారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై సమీక్షించి త్వరగా చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండవ దశలో మంజూరైన పనులను ఏ మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకొని వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మూడవ దశ పనుల కొరకు అంచనాలను తయారుచేసి పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాలోని 162 అంగన్వాడీలను అభివృద్ధి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి భవనాలకు రంగుల వేయుటకు, టాయిలెట్స్, చిన్న చిన్న రిపేర్ల కొరకు 1 లక్ష 50వేల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పెయింట్స్ కొరకు స్థానికంగా ఉన్న పెయింటర్లను ఉపయోగించుకొని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడీలకు వెంటనే బోర్డులు తయారు చేయించి ముందు భాగంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్ పట్టణ ప్రాంతంలో జి డబ్ల్యు ఎం సి ఇంజనీరింగ్ విభాగాలతో పనులు చేయించాలని సూచించారు. పనులను అధికారులు, అంగన్వాడీ టీచర్లు మానిటరింగ్ చేయాలని, త్వరగా పూర్తయ్యేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు , డిడబ్ల్యుఓ మధురిమ, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై సంబంధిత జిల్లా అధికారులు, ఎంఈఓ లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా

పరకాల, జూలై 26, మేజర్ న్యూస్: మృతుల కుటుంబాలను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన కొలను పాక రాజవీరయ్య, రామోజు వీరాచారీ, యర్రం సత్యమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవిని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వెంట బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# నిధులు ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం లేదు

**సీసీ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోండి**

**పరకాల మున్సిపల్ 21 వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంతి లాల్**

**కలెక్టర్‌కు మెమోరాండం అందజేసిన కౌన్సిలర్ జయంత్ లాల్**

పరకాల, జూలై 26, మేజర్ న్యూస్ : నిధులు ఉన్న సిసి రోడ్డు పనులు చేపట్టడం లేదని, వార్డు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సీసీ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని పరకాల మున్సిపల్ 21 వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను కోరారు. శుక్రవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్పి జయంత్ లాల్ మాట్లాడుతూ పరకాల పురపాలక సంఘం టియుఎఫ్ఐడిసి ఫేస్ 2 లో భాగంగా విడుదలైన 25 కోట్ల నిధులతో సూర రవి ఇంటి నుండి బంధం రోడ్డు వరకు వయా నటరాజ్ టాకీస్ ముందు నుండి సిసి రోడ్డు పనులు చేపట్టవలసి ఉందని చెప్పారు. గత సంవత్సరం కాంట్రాక్టర్ సిసి రోడ్డు పనులు ప్రారంభించవలసి ఉందని తెలిపారు. కానీ సిసి రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటి వరకు చేపట్టక పోవడంతో వార్డు ప్రజలు గుంతల మయమైన రోడ్డు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.



## నిమ్మగడ్డ సుబ్బారావుకు ఘన నివాళులు

### దశ దిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన చల్లా, బిఆర్ఎస్ నేతలు

పరకాల, జూలై 26, మేజర్ న్యూస్: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావుకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన చల్లా ధర్మారెడ్డి సుబ్బారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లా వెంట పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందే వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 26, మేజర్ న్యూస్: అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలనిస్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి





మాట్లాడుతూ తన నియోజక వర్గంలోని 5 మండలాలలో మంజూరైన 1145 ఇండ్లలో 615 టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టి.జి.డబ్ల్యు.ఐ.డి.సి. ఈఈ నరేందర్ రెడ్డి, డి.ఈ. కృష్ణ కుమార్, ఏ.ఈ.లు రమేష్,వెంకట నర్సు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్లో మెరుగైన సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ను అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

### లక్ష్మీపురం నిర్మిస్తున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల ప్రగతి పరిశీలించిన కలెక్టర్

వరంగల్ టౌన్, జూలై 26, మేజర్ న్యూస్: వరంగల్ పట్టణంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి వరంగల్ పట్టణంలోని లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్ సముదాయం, పరిసరాలను పరిశీలించారు. వ్యాపారులకు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండేలా మార్కెట్లో అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. మార్కెట్ మొత్తం అధికారులతో కలియ తిరుగుతూ





పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ యార్డులో పరిశుభ్రత పాటించాలని, ఎప్పటికప్పుడు కూరగాయల వేస్ట్ ను తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని అన్నారు. మార్కెట్లోకి ప్రైవేట్ వాహనాలను అనుమతించడం వల్ల కొనుగోలుదారులకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా మార్కెట్లోకి వాహనాలు అనుమతించకుండా పార్కింగ్ కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలు నిలిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విక్రయదారులకు రైతులకు వినియోగదారులకు ఉన్న సమస్యలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. విక్రయదారులు కూరగాయలు బయట విక్రయిస్తున్నట్లు పరిశీలించిన కలెక్టర్, హోల్ సేలర్స్, రిటైలర్స్ లకు మోడల్ కూరగాయల మార్కెట్లో కేటాయించిన స్టాల్స్ లలో మాత్రమే విక్రయించాలని బయట విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూరగాయలు విక్రయించుటకు వచ్చే రైతులకు కూడా సౌలభ్యం కొరకు స్థలాన్ని కేటాయించాలని మార్కెట్ అధికారులకు కలెక్టర్ కోరారు. కూరగాయల ధరల వివరాలు తెలిపే ఎలక్ట్రానిక్ పట్టికను ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. అందరికీ సురక్షితమైన, అహ్లాదకరమైన వాతావరణాన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లక్ష్మీపురం లో 24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల ప్రగతిని కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా చేయాలని జిడబ్ల్యుఎంసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, కార్యదర్శి నిర్మల, డీఈ ఎల్లేష్, జి డబ్ల్యు ఎం సి ఈ ఈ శ్రీనివాసరావు, డీఈ రవికుమార్, ఏఈ హాబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.





# పేదలను అభివృద్ధి చేయడమే

## మా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే శ్రీమతి మామి డాల యశస్వినిరెడ్డి

తొర్రూరు జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సి రెడ్డి లబ్బిదారులకు అందచేసారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 51 మంది బాధితులకు మంజురైన 11 లక్షల 81 వేల ఐదు వందల రూపాయలు (11,81,500) రూ. చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్బిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతు.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి గారు లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఝాన్సీ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి గారికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, సురేష్ నాయక్, గిరగాని కుమారస్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు

## ప్రతి ఒక్కరు సహకరించాలి

### నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐఆర్ అశోక్



గణపురం జులై 26 మేజర్ న్యూస్ సూర్య: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఆర్ అశోక్ అన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ మచ్చా సాంబమూర్తి సిసిఎస్ కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన ఎస్సైగా అశోక్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.మండలం నూతన ఎస్ ఐ గా రేఖ అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పనిచేస్తామని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు న్నా ప్రజలు నేరుగా సంప్రదించాలని సూచించారు. గ్రామాల్లో నిషేదిత గుట్కా, గుడుంబా, గంజాయి వంటి తదితర వాటిని అమ్మిన, కొన్నా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ఎస్ ఐ అశోక్ సూచించారు.అనంతరం ఎస్ ఐ అశోక్ పోలీస్ స్టేషన్ పరిశీలించి సిబ్బంది తో మాట్లాడారు. విధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి విషయం లో పూర్తి అవగహన తో సిబ్బంది ముందుకు పోవాలని సూచించారు

# విద్యార్థులు ఉన్న చోట టీచర్లు లేరు

# టీచర్లు ఉన్న చోట విద్యార్థులు లేరు...!

### ఆందోళనలో విద్యార్థులు

### మండల విద్యాశాఖ అధికారిని, మండల నోడల్

### ఆఫీసర్‌ల మధ్య సఖ్యత లేకపోవడమే కారణమా...?

చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని చెన్నారావుపేట, ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం, పాపయ్య పేట, జల్లి గ్రామాల లో మొత్తం 6 హైస్కూల్లు, బోజేర్వు, ఎల్లాయగూడెం, బాపునగర్, అమీనాబాద్ లో మొత్తం 4 ప్రాథమికోన్నత పాఠశాలలు, మిగతా ఆవాస గ్రామాలు, తండాలలలో 42 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. మొత్తం టీచర్ లు 185 కి గాను 138మంది పనిచేస్తున్నారు. 47మంది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలుగా చూపిస్తున్నారు. 42 ప్రాథమిక పాఠశాలలు బురుకుంటతండ, చౌళ్ళ తండ, దేసుల తండ, గొల్లభామల తండ, హట్యా తండ, కండిగడ్డ తండ, కోరంకుంట తండ, లచ్చినాయక్ తండ, మాణిక్యాతండ, మాలోత్ తండ, నౌశ్య తండ, పుల్లాయ బోడుతండ, వాల్య తండ, సెయింట్ థెరిసా తిమ్మరాయిని పహాడ్ మొత్తం 14 పాఠశాలలు మూత పడినవి. ఇంకా 10మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలు 10ఉన్నాయి.ఇలా ఉండగా జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారిని, మండల నోడల్ ఆఫీసర్ లు మండల స్థాయి కాంప్లెక్ పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఉపాధ్యాయ సంఘాలతో ఇటీవల సమావేశంను ఏర్పాటు చేశారు. సమావేశంలో 19మంది టీచర్ లు విదార్థులు లేని చోట ఉన్నట్లు గుర్తించారు. వారిని విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాల లకు సర్దుపాటు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతులు కూడా పొందారు. కాని ఆ టీచర్ లు కొంత మంది తమకు అనుకూలంగా ఉన్న చోటుకు వెళ్లారు.మరికొంత మంది సర్దుబాటు చేసిన చోట కాకుండా వేరే పాఠశాలలకు వెళ్ళుతుండటం వల్ల మొదటి యూనిట్ పరీక్షలు సమీపిస్తున్న ఇంత వరకు టీచర్ లు లేక పోవడంతో విద్యార్థులు ఉన్న పాఠశాలలకు తీవ్ర నష్టం జరుగుతుంది. టీచర్ ల ప్రయోజనం చూడకుండా విద్యార్థులకు న్యాయం జరిగేవిధంగా సర్దు బాటు జరగాల్సి ఉంది.

కాని ఈ విషయం పై ఉపాధ్యాయ సంఘ నాయకులను అడుగగా మండల విద్యాశాఖ అధికారిని, మండల నోడల్ ఆఫీసర్ మధ్య సఖ్యత లేకపోవడం తో ఇలా జరుగుతున్నట్లు వాపోతున్నారు .నిర్ణయాలు అమలు చేసే అధికారులు లేనప్పుడు ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఎందుకు అంటూ డిటిఎఫ్ మండల శాఖ నాయకులు అంగోతు భద్రయ్య, యాకయ్యలు ప్రశ్నిస్తున్నారు.



# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి

## కాంగ్రెస్ కట్టుబడి ఉంది

### సబ్బండ వర్గాల పద్దుని ప్రవేశ పెట్టారు

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందే పద్దుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సిల సంక్షేమానికి 33124 కోట్ల రూపాయలు, ఎస్టీలకు 17056కోట్ల రూపాయలను ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమార్క అసెంబ్లీలో విడుదల చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి లకు మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీల సంక్షేమానికి 9200 కోట్లు, మైనార్టీల సంక్షేమానికి 3 వేల కోట్లు విడుదల చేశారని ముఖ్యంగా వ్యవసాయ, విద్యారంగానికి పెద్దపీట వేశారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అరకోర నిదులు విడుదల చేస్తూ అన్యాయం చేసిందని ఎస్సీలకు దళిత బంధు ఇస్తానని మాయమాటలు చెప్పి మూడోసారి అధికారం చేపట్టాలని కలలు కన్నా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎస్సీలు, ఎస్టీలు, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. రైతన్నలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహచర మంత్రి వర్గం ఆలోచన చేసి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయడానికి కృషి చేస్తూ గత వారంలో లక్ష రూపాయల లోపు ఉన్న రైతన్నలకు రుణమాఫీ చేస్తూ చారిత్రత్మకమైన నిర్ణయాన్ని ప్రకటించి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందిందన్నారు.

# గిరిజన సంస్కృతి సంప్రదాయాలను

## బలోపేతం చేయటానికి అవగాహన సదస్సు




వెంకటాపురం నూగూరు జులై 26 సూర్య మేజర్ న్యూస్: గ్రామాల్లో గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగై పోతున్నాయి అని కె చిరంజీవి అన్నారు వెంకటాపురం మండలం పరిధిలో గల టేకుల బోరు గ్రామంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రజలలో బలోపేతం చేయటంపై అవగాహన సదస్సు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. చిరంజీవి హాజరై ఈ అవగాహన సదస్సులో చిరంజీవి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గ్రామాల్లో గిరిజన పండగలు సంప్రదాయకం గా జరగటం లేదు గ్రామాల్లో ఉన్న పెద్దలు ఆచార అలవాట్లు ఇప్పుడు ఉన్న పిల్లలకి తెలియ చేయాలి మన సంస్కృతి సాంప్రదాయాలు మనమే కాపాడుకోవాలి ఆయన తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్ యానిమేటర్స్ ఇందిరా ఉషారాణి పద్మ ప్రశాంత్ నరేష్ గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు.

# కార్గిల్ వీరులకు నివాళులు



తొర్రూరు జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్థానికఆర్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న అమర వీరుల స్తూపం వద్ద తొర్రూర్ బి. జే పి రూరల్ అర్బన్ మండలాల ఆధ్వర్యం లో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగాకార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందినఅమర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ అర్బన్ అధ్యక్షులు కస్తూరి పులేందర అలిసేరి రవిబాబు మాట్లాడుతూకార్గిల్ విజయ దినోత్సవం ప్రతి ఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుంది. 1999, జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామని అన్నారు.పాకిస్తాన్ పై విజయం సాధించి 25 సంవత్సరాలు అవుతందన్నారుఈ కార్యక్రమంలో తొర్రూర్ రూరల్ మండలప్రధాన కార్యదర్శి కొండ యాకన్న,ఓబిసి బి జే పి మోర్చ మండల అధ్యక్షుడు గుండా సురేష్, ఎస్టీ మోర్చ మండల సురేష్ నాయక్, అర్బన్ ప్రధాన కార్యదర్శి జలగం రవిందర్, బిజెపి నాయలు కందగట్ల సోమశేఖర్, చలువాది సత్యనారాయణ, ప్రదీప్, రాజేష్, రాజు, శ్రీకాంత్.సాయి. తదితరులుపాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగంలో అప్రమత్తత అవసరం

## విద్యుత్ ఏడిచల్ల పాపిరెడ్డి

## సమస్యలు వస్తే అధికారులను సంప్రదించాలి

## ఆదమరిస్తేముప్పే జాగ్రత్తలు పాటిస్తే మేలు

## విద్యుత్ ఏఈ

నెల్లికుదురు జులై 26 మేజర్ న్యూస్ (సూర్య): గత నాలుగు, ఐదు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో రైతులు ఇప్పటికే తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మండల పరిధిలోమొత్తం ఐదు సబ్ స్టేషన్లు నెల్లికుదురు,మునిగలవేడు,చెట్ల ముప్పారం, చిన్న నాగారం,ఎర్రబెల్లి గూడెం పరిధిలో సుమారు 20వేలమందివిద్యుత్ వినియోగదారులు ఉన్నారు. వ్యవసాయవినియోగదారులు సుమారు 5600 ఉన్నారు.ఇప్పటికే సాగు పనుల్లో నిమగ్నమై రైతులు,కూలీలు, గృహవిద్యుత్ వినియోగదారులు అజాగ్రత్త వల్ల విద్యుత్ ప్రమాదాలకు గురౌతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రమాదాలకు ప్రధానకారణం చిన్న అజాగ్రత్తతో కొనిసార్లు ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, దుస్తులు ఆరవేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఇనుపతీగల నువినియోగిస్తుంటారు. ఆ తీగలలో ఏ చిన్నపొరపాటు జరిగినా విద్యుత్ సరఫరా జరిగిప్రమాదాలకు కారణం అవుతుంది. ప్లాస్టిక్ లేదాసాధారణ తాడు ఉపయోగిస్తే ప్రమాదాల నుంచిబయటపడొచ్చు. దీంతో పాటు అవగాహ నలోపంతో వినియోగదారులు తమ గృహాలకువిద్యుత్ సరఫరా చేసే తీగలు, విద్యుత్ పరికరాలు నాసిరకం వాడటం, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ల వద్ద భద్రతాప్రమాణాలు (ఎరింగ్) పాటించకపోవడంతోవిద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయనితెలిపారు.

### విద్యుత్ ఏడిచల్ల పాపిరెడ్డి సూచన....

ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ మోటార్లు, పైపులు, ఫుట్ వాల్వులనుపొరపాటున తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లు, స్టార్టర్లను విధిగా ఎర్గింత్ చేయాలి.విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయని పరిక రాల వల్లే ఎక్కువగా జరుగుతా యి. ఎర్త్ చేయబడిన మోటార్లు, స్టార్టర్లు, జిఐ పైపులు, ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం, దీంతో పాటు రైతులు వినియో గదారులు తమ గృహాలు, బోరు



బావులమోటార్లవద్దతలెత్తే విద్యుత్ సమస్యలను స్వయంగా మరమ్మత్తు చేసుకోవడం ప్రమాదాలకు కారణమౌతాయి. అలాచేయకుండా అర్హత కలిగిన విద్యుత్ సిబ్బందితోపనులు చేయించుకోవాలి. వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడటం నిషేదం వ్యవసాయ మోటార్లు, గృహాల్లో అతుకులు లేనిస ర్వీసు వైరును ఉపయోగించడం ద్వారా అలా అవకాశం ఉంటుంది. విద్యుత్ లైన్ కింద పందిరీలు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. వర్షాకాలం లోస్తం భాలు తడిగా ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశంఉంటుంది. కావున మనుషులు, పశువులుస్తంభాల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. వైరింగ్ సరైన ఎర్తింగ్ చేయాలి.నాణ్యమైన ప్లగ్గులు, సెల్ఫోన్ చార్జర్లు వాడాలి.ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులుమార్చడం, రిపేరు చేయడం, ఏబీ స్విచ్చులఆపరేట్ చేయడం, కాలిన తీగెలను సరి చేయడంప్రమాదకరం. చేపల వేటకు విద్యుత్ తీగలనుఅమర్చడం వల్ల షాక్ గురై చనిపోయే ప్రమాదంఉంది. సెల్ఫోన్ చార్జింగ్ పెట్టి తడి చేతులతోతాకి మాట్లాడటం వల్ల విద్యుత్ షాక్కు గురైమృతి చెందుతారు. జంతువుల నుంచి పంట రక్షణకు విద్యుత్ పెన్సింగ్ రిత్యా నేరం.పొలాలకు విద్యుత్ కంచెలు వేయరాదు. వర్షాలు కురిసినప్పుడు తడిసిన విద్యుత్ స్తంబాలు స్టే వైర్లు,సపోర్టు వైర్లనుతడిసిన విద్యుత్ పరికరాలను తాకకూడదు. తెగిపడినవేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్నవి ద్యుత్ తీగలను తాకకూడదు. గమనించినవెంటనే సంబంధిత సిబ్బందికితెలి యజేయాలి. ఎవ్వరికైనాపొరపాటున విద్యుత్ షాక్ తగిలితేదగ్గరలోని వ్యక్తులకు షాక్కు గురైన వ్యక్తినిరక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించి నవ్యక్తిని ముట్టుకోకూడదు. షాక్ కు గురైన వ్యక్తినివేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని(కర్ర,ప్లాస్టిక్ లాంటి) వస్తువులను మాత్రమేఉపయోగించాలి. సమస్యలు వస్తే సంప్రదించండి : నెల్లికుదురు ట్రాన్స్కో ఎఇవర్షాలు కురు స్తున్నాయి. రైతులు, వినియోగదారులు విద్యుత్ సమస్యలు వస్తే సంబంధిత లైన్మెన్, సిబ్బందికి సమాచారం అందించాలని, సిబ్బంది.స్పందించకపోతే ఫిర్యాదు చేయాలి.

# సూదనపల్లి గ్రామం లోవైద్య శిబిరం

## -పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

### సూర్య ఎఫెక్ట్




కురవి జూలై 26, మేజర్ న్యూస్ (సూర్య): కురవిమండలంలోని సూదనపల్లి గ్రామంలోశుక్రవారం కురవి పిహెచ్ సి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సూర్య నేటి దినపత్రికలో ఫీవర్ ఫియర్ ' శీర్షికన ప్రచురితమైన కథనానికి వైద్యాధికారులు స్పందించి సూదనపల్లి గ్రామంలో పరీక్షలు నిర్వహించారు. సూదనపల్లిలో కురవి పీహెచ్ సి వైద్యాధికారి విరాజిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి146మందికి పరీక్షలు నిర్వహించి తీవ్రత ఎక్కువగా ఉన్న 14మంది రక్త నమూనాలను టి హబ్ కు పంపించడంజరిగిందని తెలిపారు.మరికొందరికి మలేరియా ఆర్ డి టి పరీక్షలు నిర్వహించగా నెగెటివ్ గా వచ్చాయని తెలిపారు. గ్రామ పంచాయతీ సహకారంతో పరీక్షలు చేశారు. యాంటీ లార్వాలు స్ప్రే చేసి ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫి, హెల్త్ అసిస్టెంట్ శ్రీదర్,కవిత స్టాఫ్ నర్స్ లోకల్ ఏ ఎన్ ఎం లక్ష్మి , ఆశావర్కర్లు హేమలత శ్రీలత మాదవి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం



వెంకటాపురం నూగూరు జులై 26 సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రము లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులసమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పార్టీ నిర్వహించవలసిన పాత్ర ను నాయకులు వివరించారు.ముఖ్యంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యవహారం లో జరుగుతున్న గందరగోళానికి తెర దించుతూ, అందుబాటులో ఉన్న అందరి నాయకుల అభిప్రాయాలను సేకరించి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా చిట్టెం సాయి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఈ ప్రతిపాదన ను మండల నాయకులు ఆమోదించారు.మరియి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గా గార్లపాటి క్రాంతి కుమార్ ను ఏకగ్రీవంగా ప్రతిపాదించి ప్రకటించారు.ఈ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని విషయం లో ఏరకమైన గందరగోళానికి గురి కాకుండా మండల కాంగ్రెస్ కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం శివ పల్నాటి ప్రకాష్ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసాని వేణు రమేష్ బాబు మురళి గార్లపాటి రవి నాని నగేష్ శివ దేవా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ గా ఆయేషా పర్వీన్



చెన్నారావుపేట జూలై 26 (సూర్య మేజర్ న్యూస్): మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ గా ఆయేషా పర్వీన్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ సూపరిండెంట్ గా పనిచేసిన గడ్డం దయాకర్ బదిలీపై నెక్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వెళ్లినట్లు వివరించారు.

# వర్షానికి కూలిన ఇల్లు... తప్పిన ప్రాణ నష్టం



కొత్త గూడ, జూలై 26,మేజర్ న్యూస్ (సూర్య): వారం పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పోలారం గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌసియా రషీద్ అనే దంపతులకు చెందిన మట్టి గోడ ఇల్లు శుక్రవారం ఉదయం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగాలేదని పెను ప్రమాదం నుండి బయట పడ్డారని బాధితులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుర్తించి తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.